www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం 14, మే 2026

# చివరి ఆయకట్టుకు సాగునీరు

- రైతులకు మూడింతల పరిహారం
- సింగోటం - గోపాలదిన్నె లింక్ కెనాల్ పనులు వేగవంతం
- బొల్లారంలో భూబాధిత రైతులతో మంత్రి జూపల్లి ముఖాముఖి
- భూ సేకరణకు రైతులు సహకరించాలి
- పట్టా ఉన్న అసైన్డ్ భూములతో పాటు పట్టా లేని రైతులకు కూడా పరిహారం
- సత్వరమే పరిహారం చెల్లించి పనులు మొదలయ్యేలా చూడాలి
- అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం



**కొల్లాపూర్/ వనపర్తి, అక్షిత ప్రతినిధి:** సింగోటం–గోపాలదిన్నె లింక్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, చివరి ఆయకట్టు భూములకు మిగతా 2లో..










# అభివృద్ధికి పునాది విద్య

## బడుల బలోపేతంకు కృషి : మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:**
అభివృద్ధికి పునాది విద్య అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించు కొని మంగళవారం నల్గొండ టిటిడిసిలో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతి నిధులకు విద్యపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.

రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.

ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్‌లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా విద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మిగతా 2లో..

# ఎండకు ఎండి.. వానకు తడిసి

- పట్టించుకోట్లే గోస తీర్చట్లే
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల పడిగాపులు



- రైతులకు అండగా టీఆర్ఎస్
- సూరారపు కృష్ణవేణి

**సూర్యాపేట, అక్షిత బ్యూరో:**
ఆరు గాలం పండించిన పంట అమ్ముకునేందుకు ముప్పు తిప్పలు. ఎండకు ఎండి వానకు తడిసి..రైతులను పట్టించుకోట్లే... వారి గోస తీర్చట్లే. కొనుగోలు కేంద్రాల్లో రైతుల మిగతా 2లో..

# అక్రమ కోతలకు తావివ్వొద్దు

- దిగుమతుల్లో జాప్యం వద్దు
- రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**లోకేశ్వరం, అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులను ఆదేశించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోని పలు రైస్ మిల్లులను ఆయన స్వయంగా సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు చేరుకున్న లారీలను 24 గంటల్లోపు తప్పనిసరిగా అన్‌లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు మిగతా 2లో..









# సత్తుపల్లిలో మళ్లీ అక్రమ మట్టి తవ్వకాలు

- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- అర్ధరాత్రి మట్టిని త్రవ్వి, వందలాది టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న వైనం.
- చూసి చూడనట్లు వ్యవహారిస్తున్న అధికార యంత్రాంగం
- వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సత్తుపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షులు బాణోత్ విజయ్ డిమాండ్.

2లో..

# అభివృద్ధికి పునాది విద్య

(మొదటి పేజీ తరువాయి)

ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు.

జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి, సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అక్రమ కోతలకు తావివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హమాలీల కొరత ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని,ధాన్యం దిగుమతిలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.అలాగే పీపీసీలు, రవాణా విభాగం, రైస్ మిల్లుల మధ్య సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడింగ్ చేసి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సివిల్ సప్లై అధికారులు రాజేందర్, సుధాకర్,లోకేశ్వరం తహసీల్దార్ సూర్యరావ్, ఎస్సై అశోక్



తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో మళ్లీ అక్రమ మట్టి తవ్వకాలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి ప్రాంతంలో కొద్ది రోజుల క్రితం జరిగిన నిర్లక్ష్యపూరిత అక్రమ మట్టి తవ్వకాల కారణంగా ఇద్దరు అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఇంకా ప్రజల మనసుల్లో చెరగని ముద్రగా మిగిలి ఉంది. బాధిత కుటుంబాల కన్నీళ్లు ఇంకా ఆరని పరిస్థితిలోనే, మళ్లీ అదే తరహా అక్రమ తవ్వకాలు కొనసాగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ప్రాణనష్టం జరిగినా అధికారులు పాఠం నేర్చుకోకపోవడం దురదృష్టకరం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరి అక్రమ సంపాదన కోసం భూమిని విచక్షణారహితంగా తవ్వేస్తూ, గ్రామాల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపిస్తున్నారు.

“ఈ అక్రమ తవ్వకాలు అధికారులకు తెలియకుండా జరుగుతున్నాయా..? లేక అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా రెచ్చిపోతుందా..?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. “ఇంకెంత మంది అమాయకులు బలైతే ప్రభుత్వం స్పందిస్తుంది..?” అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బాణోత్ విజయ్ పలు డిమాండ్లు చేశారు. సత్తుపల్లి పరిధిలో జరుగుతున్న అన్ని అక్రమ మట్టి తవ్వకాలనువెంటనేనిలిపివేయాలని, మట్టి మాఫియా, సంబంధిత కాంట్రాక్టర్లు మరియు బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కాకర్లపల్లి,బుగ్గపాడు, సత్తుపల్లి లో ఆరుగురు చిన్నారుల మరణాలకు కారణమైన వారిపై వేగంగా విచారణ పూర్తి చేసి కఠిన చర్యలుతీసుకోవాలని,ప్రమాదకరంగా మారిన తవ్వకాల గుంతలను వెంటనే పూడ్చివేసి ప్రజల భద్రతను కాపాడాలని కోరారు.ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అక్రమ మాఫియాపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలుతీసుకోవాలని,అవసరమైతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రజా ఉద్యమానికి కూడా వెనుకాడబోమని బాణోత్ విజయ్ హెచ్చరించారు.అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే ఆపాలి... ప్రజల ప్రాణాలను కాపాడాలి... మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడమే కవితమ్మ లక్ష్యం

**- సూరారపు కృష్ణవేణి**

**ఆత్మకూరు ఎస్,అక్షిత న్యూస్:** తెలంగాణలో ఉద్యమ కారుల ఆకాంక్షలు నెరవేర్చడం, అణగారిన వర్గాల ప్రయోజనాలు సమకూర్చడం, సామాజిక న్యాయ తెలంగాణ సాధించడం లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పనిచేస్తున్నారని టీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సూరారపు కృష్ణవేణి అన్నారు.ఆత్మకూరు ఎస్ మండలం నెమికల్ లో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ఈ నెల 20



నుంచి వచ్చే నెల 20 వరకు జెండా పండుగను జరుపుకోనుందని ప్రజల్లో చైతన్యం నిపుకుంటూ గ్రామ గ్రామాన జెండా పండుగను చేస్తున్నామని తెలిపారు.

కవితక్క ఆదేశాల మేరకు ఊరూర పార్టీ నేతలు జెండా పండుగను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కొనుగోలు కేంద్రాల్లో జరిగే అక్రమాలు అరికట్టాలని, రైతుకు మద్దతు ధర ఇవ్వడం తో పాటు మోసాలకు గురి చేయకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలు ఎండకడుతూ ప్రజలవైపున నిలబడి పోరాడుతామన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు



# ఎండకు ఎండి.. వానకు తడిసి

(మొదటి పేజీ తరువాయి)

పడిగాపులు పడాల్సి వస్తుందని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సూరారపు కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోంది ప్రభుత్వం రైతులపై కక్ష కట్టినట్టు ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు 20 రోజులు పైగా పడిగాపులు కాసే దుర్భర పరిస్థితుల్లో ఉన్నా రన్నారు. బుధవారం జిల్లాలో ఆత్మకూరు ఎస్, చివ్వేంల మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అలసత్వ వైఖరి, అక్రమ పద్ధతులపై మండిపడ్డారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించే పంట అమ్ము కోవడానికి కూడా ఐకేపీ కేంద్రాల్లో సరైన వసతులు లేవని, ఇరవై రోజులుగా ధాన్యం కొనుగోలు జరపకుండా రైతులను తిప్పు కంటున్నారని కనీస మద్దతు ధర లేదు. రైతు గోడు పట్టించుకోకుండా రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వ వైఫల్యాలు ఎండ కడతామని అన్నారు. రైతులకు అండగా టీఆర్ఎస్ పోరాడుతుందని చెప్పారు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే కొనుగోళ్లు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉప్పలాచారి, లింగయ్య, నాగేందర్, గీత, శ్యామ్ నాయక్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర కంటే మూడింతల పరిహారం అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలోని రైతు వేదిక వద్ద సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం గ్రామాలకు చెందిన భూబాధిత రైతులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమై, వారి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు రూ.11.50 లక్షల పరిహారం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మార్కెట్ విలువ రూ.1,87,500 తక్కువగా ఉందంటూ రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. బేసిక్ మార్కెట్ విలువను తక్షణమే రెండింతలు పెంచి రూ.3,75,000గా ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పెంచిన విలువ (రూ.3,75,000) ఆధారంగా భూసేకరణ చట్టం ప్రకారం మూడింతల పరిహారంతో పాటు, గెజిట్ ప్రచురించిన నాటి నుంచి వడ్డీని కూడా కలిపి ఎకరాకు మొత్తం రూ.11,50,000 చొప్పున చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణమే అవార్డు కాపీలు మంజూరు చేసి పరిహార పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్డీవో సుబ్రహ్మణ్యాన్ని మంత్రి ఆదేశించారు. అసైన్డ్, పట్టా లేని రైతులకూ సమన్యాయం సాధారణ పట్టాదారులతో పాటే అసైన్డ్ పట్టాలు కలిగిన రైతులకు కూడా ఇదే తరహా పరిహారాన్ని వర్తింపజేయాలని బొల్లారం గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకురాగా, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అసైన్డ్ పట్టాదారులకు సమాన పరిహారం అందించడంతో పాటు, ఎలాంటి పట్టాలు లేకుండా చాలా కాలంగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకు కూడా భూసేకరణ చట్టంలోని ట్రిపుల్ ఆర్ (‘3ఆర్) ప్రకారం పూర్తి పరిహారం చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 40 వేల ఎకరాలకు సాగునీరు కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో జూరాల ప్రాజెక్టు పరిధిలో 25 వేల ఎకరాలు, భీమా ప్రాజెక్టు కింద 15 వేల ఎకరాలు మొత్తం 40 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని మంత్రి జూపల్లి వివరించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికే 2018లో సింగోటం-గోపాలదిన్నె లింక్ కెనాల్‌కు పరిపాలనా అనుమతులు మంజూరు చేయించినట్లు గుర్తుచేశారు. ఈ కెనాల్ నిర్మాణం కోసం మొత్తం 305.23 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు.

**భూసేకరణ వివరాలు:**

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నర్సాయిపల్లి: 50 ఎకరాలు వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం 73 ఎకరాల 13 గుంటలు వల్లభాపూర్ 87 ఎకరాల 3 గుంటలు సంగినేనిపల్లి 94 ఎకరాల 8 గుంటలు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా భూసేకరణ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బొల్లారం, తూముకుంట సర్పంచులు సుదర్శన్ రెడ్డి, రామన్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, చిన్నారెడ్డి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## హకీంపేట స్పోర్ట్స్ స్కూల్కు రిత్విక్ ఎంపిక



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** బల్మూర్ మండలం పరిధిలోని తోడేళ్లగడ్డ గ్రామానికి చెందిన అంకురి రిత్విక్ తెలంగాణ క్రీడా పాఠశాలల కౌన్సెలింగ్లో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ఎండ తీవ్రతకు కూలీలు జాగ్రత్తగా ఉండాలి

### గౌరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శిరీష ఈశ్వర్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెల్కపల్లి మండలశీ గౌరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఉపాధి హామీ



కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గౌరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శిరీష ఈశ్వర్ కూలీలకు చల్లటి మజ్జిగను అందజేయడం జరిగింది . అలాగే కూలీలతో ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పనికి ఉదయం చల్లటి సమయంలో వచ్చి పనులు చేసి ఎండ తీవ్రత పెరిగేలోపు ఇంటికి చేరుకోవాలని తెలియజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శిరీష ఈశ్వర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు, కూలీలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యా అభివృద్ధికి సర్పంచ్ పాత్ర కీలకం

### ఎమ్మెల్యే నాగరాజు,కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికా లో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సర్పంచ్,కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని గ్రామ స్థాయిలో




విద్యాభివృద్ధికి సర్పంచ్‌ల పాత్ర ముఖ్య భూమిక పోషించేందుకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల హాజరు పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలపై సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం..

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**


ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి యెన్నం హెల్త్‌కిట్ లను పంపిణీ చేశారు . ఈసందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జనరల్ హాస్పిటల్‌లో నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి నెలా తప్పనిసరిగా హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించామని, ప్రతి వార్డుకు అవసరమైన పరికరాల వివరాలను హెచ్‌ఓడీలు సమర్పిస్తారని, వాటి ఆధారంగా అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో హాస్పిటల్ సేవలను మరింత మెరుగుపరచడానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఆశా వర్కర్ల కోసం ప్రత్యేక షెడ్ నిర్మాణం చేయడంతో పాటు, అటెండెంట్స్ కోసం కూడా అదనపు షెడ్ నిర్మించి మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

యెన్నం హెల్త్ కిట్ లను ఇప్పటి వరకు సుమారు 900 మందికి అందించామని, హాస్పిటల్‌లో ప్రసవం జరిగిన తల్లులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పట్టణంలోని నర్సింగ్ హోమ్స్ మరియు ప్రైవేట్ వైద్యులతో చర్చలు జరిపి, సుమారు 25 మహిళల ఆసుపత్రులు మరియు 30 పిల్లల ఆసుపత్రుల్లో ఉచిత ఓపీ సేవలు అందించేందుకు హెల్త్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షుడు డా. రామ్మోహన్ మరియు ప్రైవేట్ వైద్యులు సహకరిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలో విద్య తర్వాత హెల్త్‌కేర్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రాబోయే 6 నెలల నుండి 1 సంవత్సరంలో గణనీయమైన అభివృద్ధి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అధికారులు, వైద్యులు సమన్వయంతో పని చేసి సేవలను మరింత మెరుగుపరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ హాస్పిటల్‌కు ఎక్కువగా పేద కుటుంబాల నుంచి వచ్చే రోగులే అధికంగా ఉంటారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. చిన్న చిన్న లోపాలను త్వరలో సరిదిద్దుతామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, ఇంచార్జీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ శశికాంత్, కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ జె రాంమోహన్, డాక్టర్ సామ్యుల్,బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

## రహదారి ఇరువైపులా శుభ్రం – పిచ్చి మొక్కల తొలగింపు

### బొపల్లి గ్రామం పరిధి రహదారి సుబ్రం

### గ్రామ సర్పంచి మహేశ్వరం నవ్య మల్లాచారి



**నాగర్ కర్నూల్, అక్షిత న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోని బొప్పెల్లి గ్రామం పరిధిలో ఉన్న రహదారి డోజర్ తో శుభ్రం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మహేశ్వరం నవ్య మల్లాచారి ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తూ రహదారి వెంట వచ్చే వాహనదారులకు ఇబ్బంది లేకుండా రహదారి కనపడే విధంగా డోజర్ తో శుభ్రం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడా రహదారి వెంట హరితహారం మొక్కలు నాటే విధంగా కృషి చేస్తున్నట్లు సర్పంచి తెలిపారు. ఉన్నటువంటి మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పోయడం జరుగుతుంది. మొక్కలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- రైతులకు అవగాహన సదస్సు

**నాగర్ కర్నూల్,అక్షిత న్యూస్:**

లింగాల మండల పరిధిలోని వల్లభాపూర్ రైతు వేదికలో ఏ ఈ ఓ సుప్రజ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి సదస్సుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ పరిశోధన పాలెం ఆధ్వర్యంలో



శాస్త్రవేత్తలతో రైతులకు ఆరు అంశాలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చించిన అంశాలు తక్కువ యూరియా సరైనోతో మోతాదుతో వాడి సాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలి. మేరకు రసాయనాలకు అధికారులను సాంప్రదించి వినియోగించాలి ప్రకృతిని రక్షించాలి. సుస్థిర ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

మార్కెట్లో వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలి. సాగునీటిది అదా చేయాలి. వరి స్థానంలో ఆరుతడి పంటలు సాగు చేయాలి. రాబోయే వర్షాకాలం వాతావరణంలో మార్పులు వల్ల ఆధారానికి తట్టుకోగల పంటలు పత్తి జున్ను కంది పంటలు సాగు చేసుకోవాలి. సేంద్రియ పద్ధతులను పాటించి రసాయన ఎరువుల వాడకండి తగ్గించుకోవాలి. దీనివల్ల భవిష్యత్తు తరాలకు మంచి సారమైన భూమి అందించాలి. దించాలి ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ సిద్ధప్ప. జి పార్వతి . గ్రామ సర్పంచ్ సుమతమ్మ. ఉప సర్పంచ్ బాలస్వామి వ్యవసాయ విస్తరణ అధికారి సుప్రజ. అసిస్టెంట్ టు పశు వైద్యాధికారి సబ్రిం ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల భాగస్వామ్యం కీలకం

**నాగర్‌కర్నూల్‌లో విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సులో, పాఠశాలల పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు చురుకుగా ఉండాలి,**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,**

**ఎమ్మెల్సీ కూచ్చుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ సర్పంచులు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ సభ్యులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని డీ.కేఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో, విద్యా వారోత్సవాల్లో భాగంగా, విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సులో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి హాజరయ్యారు.

కార్యక్రమాన్ని సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు చొరవ చూపినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ప్రతి సర్పంచ్, వార్డు సభ్యుడు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధి ద్వారా మాత్రమే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామ పరిధిలో ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పట్ల పూర్తి అవగాహన కల్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచేలా సర్పంచులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు.

గ్రామాల్లో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల ఆకర్షణలో పడి ఆర్థికంగా దెబ్బ తినడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా అందుతుందని అందుకు అనుగుణంగా సర్పంచులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ...., జిల్లా విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడంతోపాటు,విద్యార్థుల అభ్యున్నతికి చేపడుతున్న చర్యలు, పదో తరగతిలో సాధించిన ఫలితాలపై వివరించారు. విద్యార్థుల నమోదు పెంపు, మధ్యాహ్న భోజన పథకం అమలు, డిజిటల్ తరగతులు, పాఠశాలల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో పాల్గొన్న సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు తమ గ్రామాలు, వార్డుల పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటేశ్వర్ల శెట్టి, నియోజకవర్గ పరిధిలోని మండలాల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మక్కలు కొనుగోలు కేంద్రాలలో వేగవంతం చేయాలి



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** మక్కల కొనుగోలు కేంద్రాలలో బస్తాల కొరత చూయించి రైతుల వద్ద మక్కలు కొనుగోలు చేయడంలో చాలా జాప్యం చేస్తున్నారని అదేవిధంగా కొనుగోలు కేంద్రం వద్ద టెంటు వాటర్ ఎలాంటి వసతులు రైతులకు కల్పించడం లేదని, మక్కలు ప్రభుత్వానికి అమ్మిన వారికి డబ్బులు సకాలశీలో చెల్లించటం లేదు.రైతులు చాలా ఇబ్బందికి గురై ప్రైవేట్ వ్యాపారంలో ఆశ్రయించాల్సి వస్తుందని ప్రైవేటు వ్యాపారులు ప్రభుత్వం కంటే క్వింటాల్కుఆరు ఏడు వందలు తక్కువ కొనడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మొక్కల కొనుగోలు వేగవంతం చేయాల అదేవిధంగా రైతుల ఖాతాలో డబ్బులు వెంటనే జమ చేయాలి మరియు కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలి ఎకరాకు 25 క్వింటాళ్లు మాత్రమే కొనాలని నిబంధనలు అత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అకౌంటెంట్ నాగమణి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య పులిజాల పరుశురాములు, మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక బాలైడ్డి, సిపిఎం నాయకులు బక్కయ్య, అర్జున్, సాయిలు,ప్రభాకర్ మరియు రైతులు బంగారయ్య,టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల సందర్శించిన గ్రామ సర్పంచ్ శివకుమార్

**నగర్ కర్నూలు,అక్షిత న్యూస్:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి పని చేస్తున్న కూలీల దగ్గర గ్రామ సర్పంచ్ శివకుమార్ దర్శించి ఎండలు తీవ్రత ఉండడంతో ఉదయం 6 గంటలకు పనికి ఎక్కి 11 గంటల వరకు ముగించుకోవాలని కూలీలతో మాట్లాడడం జరిగింది. పని దగ్గర త్రాగునీరు. హెల్త్ కిట్టు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమ్. ఫీల్డ్ అసిస్టెంట్ టు మరియు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం కృషి

**గ్రామంలో వాడవాడల సిసి రోడ్లు నిర్మిస్తాం**

**గ్రామ సర్పంచి వెన్నెల శేఖర్**

**నాగర్ కర్నూల్,అక్షిత న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైనటువంటి సిసి రోడ్డు పనులను బుధవారం గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. వాడవాడలో భట్టి రోడ్లను బీటీ రోడ్లుగా తయారు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు రేణయ్య.బక్కమ్మ ,గ్రామ పెద్దలు.ఎం.కృష్ణారావు.వెంకటస్వామి, కె మొగులాలు..శ్రీను.నాగులు మొదలగు వారందరూ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**ఇంటి ఆడపడుచుకు సారె అందజేసిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** గత పది సంవత్సరాల నుండి పేదల సొంతింటి కల సహకారం కాలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో కల సాకారమవుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు కమ్మరి వేదాంత చారి,ఆర్ రాములు,కే బుజ్జి, అర్బాస్, మాధవి,మంద కుమార్, కే శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణానికి కల్వకుర్తి శాసనసభ



సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుందని ఆయన అన్నారు. తలపు కొండపల్లి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు మోడల్ స్కూల్ మంజూరయ్యాయని తెలిపారు మెదక్ పెల్లి పాఠశాలకు 9 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు మిగతా నిధులను కూడా పనులైన వెంటనే మంజూరు చేశానని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణాన్ని నాణ్యతగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ. వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ రమేష్. ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అల్వాల్ రెడ్డి జగన్నాథం గౌడ్..మండల ముఖ్య నాయకులు. కసిరెడ్డి విజయేందర్ రెడ్డి. రఘు రాములు. డేవిడ్,అజీజ్ ,చెన్నకేశవులు..విష్ణు గౌడ్, జనార్దన్. నరేందర్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ అశోక్ నరేష్ గౌడ్. మల్లేష్ చెన్నకేశవులు. ఎంపీడీవో శ్రీకాంత్ ఎంఈఓ చాంప్లానాయక్. వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు...

### ప్రతి గింజను కొనుగోలు చేస్తాం.

### అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామడుగు మండలం వెలిచాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ,రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలు, సహకార సంఘం పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు వేగవంతమైన సేవలు అందించా లని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి, మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నర్సింగరావు, రామడుగు తహసీల్దార్ రాజేశ్వరి, సహకార సంఘం ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యతోనే దేశ భవిష్యత్తు నిర్మాణం

### శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** విద్యతోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు సంబంధించిన కార్పొరేటర్లకు, సర్పంచులకు ఒకరోజు కార్యశాలను స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్య కోసం అధిక నిధులు వెచ్చిస్తుందని విద్యాభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు.

ఏ దేశమైనా మౌలికంగా అభివృద్ధి చెందాలంటే విద్యాపరంగా అభివృద్ధి పథంలో పయనించాలని విద్యాభివృద్ధి జరిగితేనే దేశాభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచిత నోటు పుస్తకాలను,పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్కులను ఇవ్వడంతో పాటు పిల్లలు ఉదయమే అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వెళ్తే చెప్పే పాఠాలు సరిగా అర్థం కాకుండా ఉండే ప్రమాదం ఉందని వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహార పథకం కూడా ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. పాఠశాల విద్యకు అవసరమైన ఎన్నో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుందని ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య కోసం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఏర్పాటు చేయడం, తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే ఆవరణలో పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.. విద్యార్థులకు స్కూల్




కిట్‌తో పాటు వివిధ రకాలైన సదుపాయాలు, స్టెమ్ లాంటి ఎన్నో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టిందని వారు పేర్కొన్నారు. ఈ విషయాల మీద సర్పంచులు కార్పొరేటర్లు అవగాహన కల్పించుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనందించుటకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్, డైట్ ప్రిన్సిపాల్, ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ శ్రీ రామ్ మొండయ్య, మండల విద్యాదికారులు ఆనందం, బద్రయ్య, వాసవి,సిడిపిఓ, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, జి.సి.డి.ఓ ఉమ,ఆర్.పి లు గాజుల రవీందర్, కేఎస్ అనంతాచార్య ఖాజా మంజూరలి, ఈ మూడు మండలాల సర్పంచులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థినికి ఘన సన్మానం

### ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క వేణుగోపాల్ యాదవ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్, మే13: ఇంటర్ ఫలితాలతో అధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం చేసి నగదు బహుమతి అందజేసిన ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నక్క వేణుగోపాల్ యాదవ్ కోడేరు మండలం బావాయి పల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ పెంటయ్య చిట్టెమ్మ కుమార్తె అశ్విని ఎంపీసీలో 1000/991 మార్కులు సాధించింది విషయం తెలుసుకున్న ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నక్క వేణుగోపాల్ యాదవ్ తన నివాసంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి



10,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బావాయిపల్లి గ్రామ వార్డు మెంబర్లు బుగ్గ స్వామి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల గ్రామాలలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సర్పంచులు ఉప సర్పంచుల పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు హాజరై వివాహ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెన్న చర్ల గ్రామంలో ఉప సర్పంచ్ వై రాముడు గారి మేనకోడలు అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం అనంతవరం గ్రామంలో జరిగిన ఎన్ని వేడుకకు హాజరయ్యారు పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామ ఏదుల సుందరమ్మ శ్రీనివాసులు, గుమ్మకొండ రమేష్ ఆహ్వానం మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి ఎండి నిరంజన్ వివాహ వేడుకకు హాజరై వధువు రాధ వరుడు రమేష్ గౌడ్‌ని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే గ్రామంలో నూతనంగా వివాహం చేసుకున్న ఏదుల రాఘవేందర్ భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లి నూతన జంటను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామ సూర్య ఇంద్రమ్మ వెంకటస్వామి గౌడ్ కుమార్తె వివాహ వేడుక ఆహ్వానం మేరకు పెద్ద కార్పాముల గ్రామంలో జరిగిన





కళ్యాణ వేడుకకు హాజరై వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. దేవుళ్ తిరుమలాపూర్ గ్రామంలో గుణమోని సరోజ లింగస్వామి కుటుంబ సభ్యులు కొండ్రావుపల్లి గ్రామం ఎడుపుల హైమావతి కురుమయ్య ఇరువురి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వధువు మౌనిక వరుడు రమేష్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు చిన్న కారుపాముల నాయనోనిపల్లి మైసమ్మ చైర్మన్ పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ డి మంజుల శ్రీనివాసులు కుమార్తె వివాహ వేడుక ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు వెన్నచర్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు గడ్డి గోపుల పర్వతాలు తమ్ముడు గడ్డి గోపుల యాదమ్మ నాగేష్ కుమార్తె వివాహ ఆహ్వానం పానగల్ మండలం పిల్లరాల్లపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధువు మౌనిక వరుడు సతీష్‌లను అత్యంత వేసి ఆశీర్వదించారు వారితోపాటు పెద్దపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి సత్యం మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య మాజీ ఎంపిటిసి బి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెన్నచర్ల గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం

**దేవరకద్ర, అక్షిత న్యూస్:**
శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకమండలి ప్రమాణస్వీకారంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, నూతనంగా ఎన్నికైన చైర్మన్ బత్తుల బాలరాజ్ కి, పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేకూచుకుళ్ల రాజేష్ రెడ్డి



అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నా మని, అందులో భాగంగా ముఖ్యమంత్రిని స్వయంగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు.

అంతేకాక దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి (కాటేజెస్, కళ్యాణమండపం) అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి పలువురు దాతలను సంప్రదిస్తున్నామని అన్నారు. అదేవిధంగా స్నేహ కంపెనీ యజమాన్యంతో చర్చించి, వారితో ఆలయ మహా మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు, పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తు పనిచేస్తున్నామని అన్నారు. నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని కోరుతూ, ఈ సందర్భంగా నూతన పాలకమండలికి ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...కురుమూర్తి స్వామి చాలా మహిమ గల దేవుడని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని, దేవుడి ఆశీస్సులతో ఇక్కడికి నాలుగు సార్లు రావడం జరిగిందని, నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి. స్వర్ణ సుధాకర్ రెడ్డి , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యం : అధ్యక్షుడు సంతోష్ కుమార్

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ (రిజిస్ట్రేషన్ నం. 332/2022) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం స్థానిక ఠాగూర్ స్టేడియం ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో విలేఖరులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మూడోసారి వరుసగా అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్ కుమార్ (విశాలాంధ్ర) ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కిరణ్ కుమార్ (ప్రజా ప్రతిభ), కోశాధికారిగా కూరపాటి శ్రీనివాస్ (టుడే టీవీ), ఉపాధ్యక్షుడిగా బద్రి సంతోష్ (క్రైమ్ మిర్రర్), సహాయ కార్యదర్శిగా గంజి సతీష్ (అక్షిత) ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా ఎరుకల బుచ్చిబాబు (సిటీ న్యూస్), ఎర్రవల్లి శ్రీనివాస్ (అక్షర విజేత), పిల్లి రవికిరణ్ (తెలంగాణ వాణి), మారేపల్లి సాయి కుమార్ (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్), డొలకల సంతోష్ (హైదరాబాద్ ఎస్టేట్) కొనసాగుతున్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతే క్లబ్ బలమని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేస్తేనే సమాజంలో మీడియాకు మరింత గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ప్రతి విలేఖరి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు.రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ స్వతంత్రంగా కొనసాగుతుందని, క్లబ్ ప్రతిష్టకు భంగం కలిగించేలా విలీనం పేరుతో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రెస్ క్లబ్ పేరుతో విహారయాత్రల కోసం సహకారం కోరుతూ పట్టణంలో తిరుగుతున్న వ్యక్తులకు రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్‌తో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అటువంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు.






# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో99 రోజులలో భాగంగా భువనగిరి జిల్లా పరిధిలోని సర్పంచులు, కౌన్సిలర్లలకి నిర్వహించిన కార్యశాల కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై మరింత శ్రద్ధ పెట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆధునిక సదుపాయాలు, మెరుగైన బోధనతో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదవుతుండటం ప్రభుత్వ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం స్వాగత నృత్యం ప్రదర్శించిన విద్యార్థులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు.



విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్ర మంలో భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, విద్యాశాఖ అధికారులు, భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవం

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న**
**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**
**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**మాజీ మంత్రులు మహమూద్ ఆలీ,శ్రీనివాస్ గౌడ్,**
**మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,నరేందర్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
ఆధ్యాత్మిక చింతనతో అభివృద్ధి సాధ్యమై మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి హరీష్ రావు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చెగూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ ఆంజనేయ



స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూద్ ఆలీ,శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,నరేందర్ రెడ్డి,మాజీ చేగుర్ సర్పంచ్ మామిళ సంతోష విట్టల్,బీఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

### మొక్క జొన్న కొనుగోలు పరిశీలన

### రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలుకు చర్యలు

జడ్చర్ల,అక్షిత న్యూస్: రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ బుధవారం జడ్చర్ల పట్టణంలో పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించారు.

మార్కెట్ యార్డ్‌లో మొక్క జొన్న కొనుగోలు పరిశీలించారు.కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. రైతులు,అధికారులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా మొక్క జొన్న కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని,రైతులు ఆందోళన చెంద వద్దని అన్నారు.మార్కెట్‌కు వచ్చిన మొక్క జొన్న కొనుగోలు చేయటంతో పాటు కొనుగోలు చేసిన మొక్క జొన్న వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి కృష్ణ,జిల్లా మార్కెటింగ్ అధికారిణి బాలమణి,తహశీల్దార్ నర్సింగ రావు,తదితరులు ఉన్నారు

## నవ లిమిటెడ్ సహకారంతో సరోజ వృద్ధాశ్రమంనకు సహాయం

### -వంట సామాన్లు,పరుపులు, మంచములు, గృహోపకరణాలు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట చేతుల మీదుగా అందజేత...

భద్రాచలం (అక్షిత న్యూస్):

నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్ర మాలలో భాగంగా నేడు మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ (సరోజ వృద్ధాశ్రమం) భద్రాచలంనకు వంట సామాగ్రి, పరుపులు,మంచములు, గృహోపకరణా లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట వారి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సరోజ , వృద్ధాశ్రమంలో, వృద్ధుల అవసరాలను







'నవ లిమిటెడ్'మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్లగా వారు తక్షణమే స్పందించి వంట సామాగ్రి, పరుపులు,మంచములు, గృహపకరణాలు, దోమతెరలు, దుప్పట్లు, కండువాలు అందజేసిన నవ లిమిటెడ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడారు. సరోజినీ ఉదయ్ శ్రేయము అందిస్తున్న సేవలను కొనియాడారు...

మానవతా దృక్పథంతో సరోజ వృద్ధాశ్రమానికి వంట సామాగ్రి, పరుపులు, మంచములు, గృహోపకరణాలు అందజేసిన నవ సి.ఎస్.ఆర్ లిమిటెడ్ వారిని అభినందించారు.. స్వచ్ఛందంగా సేవా సంస్థ ఏర్పాటు చేసి అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పించడం అభినందనలు తెలిపారు..

ఈ కార్యక్రమలో సత్యనారాయణ (ఫైనాన్స్)
మేనేజర్ సి.ఎస్.ఆర్,సి.హెచ్ శ్రీనివాస్ రావు,శ్రావణ్,సాయి,
సి ఎస్ ఆర్ సిబ్బంది మరియు వృద్ధులు పాల్గొన్నారు.

## గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల పరికరాలు, అంబులెన్స్ అందజేత

కరీంనగర్, అక్షిత బ్యూరో: కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ విభాగంలో శస్త్రచికిత్సలకు అవసరమయ్యే రూ. 36 లక్షల విలువైన పరికరాలు ఎముకల, సి-ఆర్మ్ (ఎక్స్ రేలు),అంబులెన్స్ ను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సంరక్షణ, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స సౌకర్యాలకోసం కరీంనగర్ రోటరీ క్లబ్ అందించిన పరికరాలు ఎంతో ఉపయోగపడనున్నాయి.రోటరీ ఫౌండేషన్ యొక్క గ్లోబల్ గ్రాంట్ కార్యక్రమం క్రింద అమలు చేయబడిన ఈ ప్రాజెక్ట్ కు అమెరికాలోని కాలిఫోర్నియా కు చెందిన లివర్ మోర్ రోటరీ క్లబ్ వారు మద్దతు ఇవ్వగా, రోటరీ మాజీ జిల్లా గవర్నర్ రో॥ డికె ఆనంద్ నాయకత్వంలో పూర్తయింది. రోటరీ జిల్లా 3150 ఫౌండేషన్ చైర్మన్ రో॥ కె ప్రభాకర్, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రో॥ రమేష్ వంగల, రోటరీ క్లబ్ లివర్ మోర్,కాలిఫోర్నియా మాజీ సెక్రెటరీ రో॥ బివి రావు,గవర్నమెం జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ జి. వీరారెడ్డి సమక్షంలో రోటరీ జిల్లా 3150 గవర్నర్ రో॥ డా యస్ వి.రాంప్రసాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వారికి అందచేసారు. రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ రో॥ జి వెంకటకిషన్, కరీంనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రో॥ చీటి రామారావు, సెక్రటరీ రో॥ పవన్ క్రిష్ణ , క్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్స్ చైర్మన్ యన్ రాం మోహన్



రావ్ , రోటరీ క్లబ్ ఆఫ్ కరీంనగర్, మంచిర్యాల, జగిత్యాల, వరంగల్ సభ్యులు మరియు హాస్పిటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మన బడి మన బాధ్యత నినాదంతో విద్యా వారోత్సవాల అవగాహనా సదస్సు

సత్తుపల్లి, అక్షిత న్యూస్: సత్తుపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో "విద్యావారోత్సవాలు" సందర్భంగా సర్పంచ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ల అవగాహన కార్యక్రమంఘనంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ప్రతివిద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, డిజిటల్ విద్యా విధానాల అమలు, సమాజభాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుతం ఎఎక్స్ ఎల్ ల్యాబ్స్, ఎఫ్ఎల్ ఎన్ కార్యక్రమం,ఎల్ ఇపి(లెర్నింగ్ ఎన్హాన్స్ మెంట్ ప్రోగ్రామ్), డిజిటల్ క్లాస్‌రూమ్స్, పిఎంఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలలు వంటి పలు వినూత్న విద్యా కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని మండల విద్యాశాఖ అధికారియన్. రాజేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ఎల్ ఎన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ (ఇసిఆర్) కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల పఠన నైపుణ్యాలను పెంపొం దించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం ఎల్ ఇపి కార్యక్రమం ద్వారా ప్రత్యేక బోధన అందిస్తున్నట్లు తెలిపారు.ఎస్ ఎస్ సి ఫలితాలలో మెరుగుదల సాధించేందుకు నిరంతర కృషి కొనసాగుతోందని చెప్పారు.ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహిస్తూ ఇంటర్నెట్ సదు పాయం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్ పి), స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఖాన్ అకాడమీ మరియు ఇతర డిజిటల్ రిసోర్స్‌లను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, త్వరలో ప్రారంభమయ్యే బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, 21 వస్తువులతో కూడిన ఎడ్యుకేషనల్ కిట్, ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, షూస్, బెల్టులు, టైలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు కౌన్సిలర్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత సహకరించాలని, విద్యార్థుల నమోదును







పెంచేందుకు గ్రామ స్థాయిలో చైతన్యం కల్పించాలని కోరారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, ఉపాధ్యా యులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు."మన బడి – మన బాధ్యత" అనే నినాదంతో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహా, ఎంపీడీఓ నాగేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్, జెవిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపి, కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి,ఎంపిఓ జ్యోత్స్నాదేవి తదితరులు పాల్గొన్నారు

## ఒకవైపు పాలీసెట్ మరోవైపు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

### వేర్వేరుగా పాలిసెట్ మరియు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల కేంద్రాలు

### సత్తుపల్లిలో ప్రశాంతంగా పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు

సత్తుపల్లి, అక్షిత న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాలీసెట్ మరియు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం రోజు జరిగాయి. పాలీసెట్ మరియు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించడానికి అధికారులు వేరువేరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో వివిధ ప్రాంతాలకు చెందినటువంటి విద్యార్థిని విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.ఈ పరీక్షలు సత్తుపల్లి పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి. సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పాలిసెట్ అర్హత పరీక్షలు నిర్వహించారు. గాయత్రి జూనియర్ కళాశాల శ్రీవాణి జూనియర్ కళాశాల










శాంతినికేతన్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎండ కట్టండి

**అర్హత ఉన్న ప్రతి కార్మికుడికి 200 పని దినాలు కల్పించి రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలి.**

**పేర్ల.నాగయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు.**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య ఈరోజు సంగెం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి,ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొనడం జరిగింది.

ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పని అమలుకు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం కేవలం లక్ష కోట్లు మాత్రమే కేటాయించిందని, ఈ లక్ష కోట్లు ఇప్పటివరకు ఉన్న చెల్లింపులకు మాత్రమే సరిపోతాయని, మరి మిగతా పనులను ఏ విధంగా కొనసాగిస్తారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీసినారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 1,66,707 జాబ్ కార్డు కలిగిన వారు ఉండగా, ప్రభుత్వం ఈ సంవత్సరం20,86,820 పని దినాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నదని, కానీ ఇప్పటివరకు 3,66,438 పని దినాలు మాత్రమే కల్పించినదని ఆయన అన్నారు. అంటే కేవలం 17.56 శాతం కూలీలకు మాత్రమే పని కల్పించారని, మిగతా వారికి పని కల్పించలేకపోయారని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం ప్రతి కార్మికునికి 210 పని దినాలు కల్పించి, రోజుకు కనీసం 600 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఎండ బారిన పడకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు కాగితాలకే పరిమితమైనాయని ఏ గ్రామంలో కూడా ఇవి అందుబాటులో లేవని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇస్తామన్నా నెలకు రూ.1000 పెన్షన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజులలో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాకులారాపు మధుసూదన్ రెడ్డి, జటంగి వెంకన్న, మారగాని రమేష్, వీరబోయిన లింగయ్య, వీరబోయిన విష్ణు, జట్టంగి భాను, ఉప్పుల నరేష్, శ్రీశైలం, చెడుపాక ముత్తమ్మ, పానుగంటి దానయ్య స్రవంతి , జట్టంగి సునీత, కొనతం రమాదేవి ఉప్పమ్మ, రాములమ్మ, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



## హెచ్ సి ఏ టుడే లీక్ ఖమ్మం జిల్లా టీంకి ఎంపికైన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు

**భద్రాచలం (అక్షిత న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్లు హెచ్‌సిఏ టుడే లీగ్ జట్టుకు ఎంపిక కావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమైంది. అకాడమీకి చెందిన రత్నా ఆరియన్, ప్రసన్న కుమార్, హర్ష వర్ధన్ నాయుడు మరియు సుహాస్ తమ ప్రతిభతో హెచ్‌సిఏ టుడే లీగ్ క్రికెట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు.

ఈ సందర్భంగా చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచులు చరణ్ తేజ, రవితేజ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ నలుగురు క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ఎంపికపై ఖమ్మం జిల్లా క్రీడాభిమానులు, తల్లిదండ్రులు మరియు అకాడమీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# గిరిజన యువతి,యువకులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ తరగతులు

**భద్రాచలం ఐటిడిఏ ద్వారా వివిధ కోర్సులలో గిరిజన నిరుద్యోగులైన యువతకు ట్రైనింగ్...**

**భద్రాచలం (అక్షిత న్యూస్):** నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు వృత్తి నైపుణ్యములో భద్రాచలం ఐటిడిఏ ద్వారా శిక్షణ ఇవ్వబడుతుందని, గిరిజన నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు స్థిరపరచుకోవాలని, జి పి తండాలవారీగా యువతీ యువకులను గుర్తించి దానికి సంబంధించిన ప్రతిపాదనలో సోమవారం నాటికి సమర్పించాలని తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.యం సంబంధిత ఐటిడిఏ పీవో లకు ఆదేశించారు.

బుధవారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ నుండి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి,ట్రైకర్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏల వారీగా గిరిజన యువతి యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐటిడిఏ వైటిసి ద్వారా నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వివిధ రకాల వృత్తి నైపుణ్యాల శిక్షణలు ఉచిత వసతి సౌకర్యాలు కల్పించి అందించడానికి అనువుగా ఉండే భవనాలను గుర్తించాలని, భవనాలలో శిక్షణ తీసుకునే యువతీ యువకులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి ఐటీడీఏకు 2,300 మంది యువతీ యువకులకు అప్పరేల్ మేడ్ అండ్ హోం ఫర్నిచర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 400, బ్యూటీ వెల్నెస్. 250, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 750, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 250, టూరిజం మరియు హాస్పిటలిటి 400, నిమ్స్ ఎమ్మెస్ ఎం ఇ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 250 మంది కి తప్పనిసరిగా నైపుణ్యాల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను సంబంధిత మండల అధికారులు అలాగే లోకల్ రిప్రజెంటేటివ్ పర్సన్లను ఎంపిక చేసుకొని నిరుద్యోగులైన యువతను గుర్తించి తప్పనిసరిగా ట్రైనింగ్ అందించాలని సూచించారు.. ప్రతిపాదనలతో పాటు వైటీసీలలో మైనర్ రిపేర్లకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఐటీడీఏ పరిధిలోని వైటీసీలలో తప్పనిసరిగా యువతీ యువకులకు స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటీసీలు అందుబాటులో లేని చోట ప్రవేట్ భవనాలను గుర్తించి శిక్షణలు అందించేలా చూడాలని అన్నారు.

ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను ఉపాధి అవకాశాలు కల్పించడానికి సోషల్ మీడియా, పత్రికా ప్రకటనల ద్వారా సమాచారం అందించడం జరిగిందని, అలాగే స్థానిక ఎంపీడీవోల ద్వారా ఉపాధి అవకాశాల ప్రకటనలు జారీ చేసి యువతీ యువకులను గుర్తించడం జరుగుతుందని, ప్రస్తుతం వై టి సి ఇల్లందు భద్రాచలంలో అందుబాటులో ఉన్నాయని ఖమ్మంలో ప్రైవేట్ భవనంలో శిక్షణ అందించడానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో సిద్ధం చేశామని, 220 మంది గిరిజన యువతి యువకులు సిద్ధంగా





ఉన్నారని ఈ నెలలో తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని, అదనంగా 360 మంది గిరిజన యువతి యువకులను గుర్తిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు వై టి సి ఇల్లందు, చర్ల,దుమ్ముగూడెం గుండాల, టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో ఓబులేషన్ క్యాంపులు ప్రారంభించి నైపుణ్యాల శిక్షణ అందించుటకు చర్యలు చేపట్టాలని సూచించారు.. ఈ నెల చివరి నాటికి వై టి సి భద్రాచలం, ఇల్లందులలో 12 బ్యాచులకు కలిపి 360 మందికి నైపుణ్యాల శిక్షణ కేంద్రాలు ప్రారంభించాలని చెప్పారు. గిరిజన గ్రామాలలోని గిరిజన మహిళలు కుట్టు శిక్షణా ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తమ గ్రామాలలోనే బ్యాచుల వారీగా అందించాలని కోరుతున్నందున దానికి తప్పనిసరిగా అనుమతి ఇచ్చినచో శిక్షణ అందిస్తామని పిఓ తెలుపగా దానికి సంబంధించిన వివరాలు ప్రతిపాదనలలో పొందుపరిచి సమర్పించాలని డైరెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వై టి సి ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# కవితమ్మ సీఎం కావాలంటూ ప్రత్యేక పూజలు

**రాష్ట్రాన్ని ఒక తల్లిలా పాలించాలి**

**దండుమైసమ్మ ఆలయంలో పూజలు చేసిన కృష్ణవేణి**

**ఆత్మకూరు ఎస్, అక్షిత న్యూస్:**

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితమ్మ తెలంగాణ రాజకీయాల్లో ఉన్నత స్థాయికి చేరి రాష్ట్రాన్ని ఒక తల్లిలా పరిపాలించాలని కోరుతూ సూర్యాపేట జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు సూరారపు కృష్ణవేణి బుధవారం ఆత్మకూరు ఎస్ మండలం దండుమైసమ్మ ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు. పార్టీ నేతలతో కలిసి ఆలయంలో కవిత పేర అర్చన చేయించి అమ్మ వారిని మొక్కుకున్నారు. కవితక్క తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని, ప్రజలకు సుభిక్ష పాలన అందించాలని, రాజకీయ భవిష్యత్ బంగారు మయం కావాలని దండు మైసమ్మ తల్లి కోరుకున్నామని కృష్ణవేణి తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారి కృష్ణవేణికి అమ్మవారి ఆశీర్వచనం అందించి, చీరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ మండలం నాయకులు గజవెల్లి ఉప్పలాచారి, గీత, గుండాల లింగయ్య, చింతకుంట్ల నాగేందర్ పాల్గొన్నారు.